క్లుప్తంగా

కొబ్బరి చెట్ల ఫలసాయానికి వేలం ఖరారు



వాకతిప్ప సచివాలయంలో బహిరంగ వేలం నిర్వహిస్తున్న అధికారులు

కొత్తపల్లి: మండలంలోని వాకతిప్ప ఊర చెరువు గట్టుపై ఉన్న 25 కొబ్బరి చెట్ల ఫలసాయం పొందేందుకు గురువారం బహిరంగ వేలం నిర్వహించారు. వాకతిప్ప సచివాలయంలో సర్పంచ్ పాలని దొరబాబు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 25 కొబ్బరి చెట్ల నుంచి వచ్చే ఫలసాయం మూడు సంవత్సరాల పాటు పొందేందుకు వేలం నిర్వహించారు. స్థానిక పాటదాడుడు పాలికి వెంకటరమణ రూ.70 వేలకు దక్కించుకున్నాడు. పాట కాలంలో కొబ్బరి చెట్లకు ఏ విధమైన నష్టం కలిగించరాదని అధికారులు సూచించారు.

పేకాడుతున్న నలుగురి అరెస్టు

జగ్గంపేట: గ్రామ శివారున వైన్ షాపు సమీపంలో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై గురువారం అర్ధరాత్రి పోలీసులు దాడి చేశారు. పేకాడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి నుంచి రూ.7300 స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక ఎస్సై విద్యాసాగర్ తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు చెప్పారు.

పేకాట శిబిరంపై దాడి

గండేపల్లి: మండలంలోని సూరంపాలెం గ్రామ శివారులో పేకాట శిబిరంపై శుక్రవారం పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో నలుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ.4250 స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై వై.గణేష్ కుమార్ తెలిపారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోండి



పి.దొంతమూరులో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే పెండెం దొరబాబు



అమీనాబాద్‌లో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న అధికారులు

ఎమ్మెల్యే పెండెం దొరబాబు

పిఠాపురం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పెండెం దొరబాబు సూచించారు. పిఠాపురం పట్టణంలోని రథాలపేట, పిఠాపురం మండలం పి.దొంతమూరులో శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వందలాది మంది లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కొత్తపల్లి లక్ష్మి, కొత్తపల్లి రమణ బాబ్జి, వివిధ శాఖలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నేతలు పాల్గొన్నారు.

కొత్తపల్లి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు వచ్చాయని అమీనాబాద్ సర్పంచ్ నక్క మణికంఠబాబు అన్నారు. మండలంలోని అమీనాబాద్ సచివాలయం-2 వద్ద శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులకు సర్పంచ్, అధికారులు పలు రకాల సర్టిఫికెట్లు అందజేశారు. ప్రతిఒక్కరూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అబ్రహం లింకన్, తహసీల్దార్ జీవీఎస్ ప్రసాద్, ఈఓపీఆర్డీ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపురంలో..

పెద్దాపురం: పట్టణంలోని అంబేడ్కర్ భవన్‌లో మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసీ మంగతాయారు, వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ హాజరై మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా పేదలకు అందుబాటులో ఎటువంటి రుసుము లేకుండా అవసరమైన ధ్రువపత్రాలు అందిస్తున్నట్టు తెలిపారు. ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పలువురికి ధ్రువపత్రాలు అందజేశారు. టీపీఓ ఉమామహేశ్వరావు, ఆర్ఓ చంద్రశేఖర్, కౌన్సిలర్లు కొట్టి పవన్‌కిషోర్, ఆరెళ్ళి వీర్రాఘవులు, విడదాసరి రాజా, కో-ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సామర్లకోటలో ధ్రువపత్రాలు అందజేసిన చైర్‌పర్సన్ అరుణ తదితరులు

సామర్లకోట మండలం బలుసులపేటలో..

సామర్లకోట: స్థానిక బలుసులపేట సచివాలయం వద్ద శుక్రవారం జగనన్న సురక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ పాల్గొని మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జగనన్న సురక్ష ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు ఊబా జాన్‌మోజెస్, గోకిన సునేత్రదేవి, మున్సిపల్ కమిషనర్ జె.రామారావు, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు, జగనన్న సురక్ష పట్టణ కన్వీనర్ ఇరుసుమళ్ల సాయి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



చంద్రంపాలెంలో సర్టిఫికెట్లు అందజేసిన తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంపీపీ తదితరులు

చంద్రంపాలెంలో 272 సర్టిఫికెట్లు అందజేత

సామర్లకోట: మండల పరిధిలో చంద్రంపాలెంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరంలో 272 సర్టిఫికెట్లను తహసీల్దార్ ఎస్ఎల్‌వీ కుమారి అందజేశారు. ఎంపీడీఓ డి.శ్రీలలిత, ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, ఈఓపీఆర్డీ కె హరికృష్ణ సత్యారెడ్డి, సర్పంచ్ చీమల భవాని తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కుంకుమ పూజలు



సామూహిక కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

పెద్దాపురం: స్థానిక మరిడమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సామూహిక కుంకుమ పూజలను వైభవంగా నిర్వహించారు. ఆలయ ట్రస్టీ చింతపల్లి బ్రహ్మాజీ, అసిస్టెంట్ కమిషనర్ సీహెచ్.రామ్మోహనరావుల ఆధ్వర్యంలో పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలు చేశారు.

విస్తృతంగా ఎస్ఈబీ దాడులు

ప్రత్తిపాడు/ఏలేశ్వరం: స్థానిక స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) పరిధిలోని గ్రామాల్లో శుక్రవారం విస్తృతంగా దాడులు నిర్వహించినట్టు స్థానిక ఎస్ఈబీ సీఐ పి.అశోక్ తెలిపారు. ఏలేశ్వరం మండలం జడ్డంగి అన్నవరంలో సారా స్థావరాలపై దాడులు నిర్వహించి, సారా తయారికి సిద్ధం చేసిన 900 లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేశామన్నారు. 8 లీటర్ల సారా, సారా తయారీ సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన



గొల్లప్రోలు సూరంపేటలో బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పెండెం దొరబాబు

పిఠాపురం: గొల్లప్రోలు నగర పంచాయతీ 1వ వార్డు సూరంపేటలో బ్రిడ్జి నిర్మాణ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే పెండెం దొరబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సూరంపేట వాసులకు దారి లేకపోవడంతో ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారి సమస్యలకు చెక్ పెట్టేందుకు రూ.25 లక్షలతో బ్రిడ్జి నిర్మిస్తున్నట్లు తెలిపారు. వర్షాలు, వరదల సమయంలో ఇక్కడి ప్రజలు పడుతున్న కష్టాలు స్వయంగా చూసినందున కొంత ఆలస్యమైనప్పటికీ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకున్నామన్నారు. వెంటనే పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేసేలా చూడాలని అధికారులను కోరారు. తమ సమస్యకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యేకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు గండ్రేటి శ్రీరామచంద్రమూర్తి, మొగలి బాబ్జి, పర్ల రాజా, మొగలి అయ్యారావు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్



BUILDING FOR SALE

■ కాకినాడ రూరల్ కొవ్వాడ మెయిన్ రోడ్డులో 213 చ.గ. స్థలంలో S/F బిల్డింగ్ G+1-2BHK+2 Shops అమ్మకమునకు కలదు. ✆ : 90000 09016 [R-1861]

SITE FOR SALE

■ కొవ్వూరు గౌతమినగర్, రెసిడెన్షియల్ ఏరియాలో 300 చ.గజాలు స్థలం అమ్మకం. సంప్ర: ✆ 6305844613. [B-786396]

■ కాకినాడ, భానుగుడి , 80 అ॥లు మిల్లట్రీ రోడ్డులో దక్షిణం, స్మార్ట్‌సిటీ 80 అ॥లు రోడ్డులో E/F కమర్షియల్ స్థలములు సూరంపాలెం, యానాం రోడ్డు, ఉప్పాడ బీచ్ రోడ్డులో కలవు. పి.ఎ.స్వామి. ✆ : 98481 07949 [R-47]

PLOT FOR SALE

■ తూర్పుగోదావరి జిల్లా, తాళ్లపూడి మెయిన్ రోడ్డు అనుకుని విక్టరీ బజార్ వెనక నివాస మరియు వ్యాపారానికి అనువుగా 1300,450,300,150 చ॥గ॥ అమ్మకమునకు కలదు. సం.ప్ర :83090 25067 [P. 1167166]



GOLD FINANCE



■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్క్రాప్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299 [B-2366]

ASTROLOGY



■ ICAS ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రాలజికల్ సైన్సెస్ వారిచే జ్యోతిష్యంలో డిప్లొమా కోర్సులు తేది.29-07-23 క్లాసులు ప్రారంభము. Ct : (1) గీతా విద్యాలయం, అమలాపురం, 94928 13554. (2) వెంకటేశ్వర నగర్ పార్క్ వద్ద రాజమండ్రి సెల్ : 99666 66659 – J. శ్రీనివాస్, www.icasindia.org [V- 7457]

HEALTH CARE



■ శ్రీజ రుమటాలజీ: రాజమండ్రి 9666 70 9666 అన్ని రకాల కీళ్ళనొప్పులు, వాపులు, వాతం, కాళ్ళు చేతులు తిమ్మిర్లు, కండరాల నొప్పులు & సయాటికా, మెడ, నడుము, మోకాళ్ళు నొప్పులు చూడబడును. [B-1165684]



■ హైదరాబాదులో ఉద్యోగ అవకాశాలు M/F కేర్‌టేకర్స్ కావలెను. జీతం 16-18 వేలు భోజన వసతి ఇన్సూరెన్స్ సౌకర్యం కలదు. ఆసక్తి కలవారు కింది నెంబర్‌కి కాల్ చేయండి. +91 6300813664 [G-843]

■ ఈస్ట్ గోదావరి జిల్లాలో, మండలాల వారీగా హార్టికల్చర్ & అగ్రికల్చరల్ డిపార్ట్‌మెంట్ నందు ఫీల్డ్ వర్క్ చేయుటకు అభ్యర్థులు కావలెను. సెల్ : 9493103239. [A-2584]

■ శ్రీసాయిరాం హోమ్‌కేర్ Hydలో శ్రీమంతుల ఇండ్లలో ఇంటిపని వంటపని, వృద్ధులను, చిన్న పిల్లలను చూసు కొనుటకు స్త్రీ/పు.కావలెను. జీతం: 18000/- ఏజెంట్ కమీషన్ 7K. 9666001826, 9666001827 [H-189361]

■ ప్రముఖుల ఇళ్ల వద్దనే ఉండి వృద్ధులను, బెడ్ పేషెంట్లను చూసుకొనుటకు M/F కేర్ టేకర్స్, ఆయాలు, నర్సులు కావలెను. జీతం: 14-20K, వసతి + భోజనం, VJA. ✆ 91608 35559, 78158 35561 [B-249]

■ అర్జెంట్‌గా సౌదికి కమీషన్ బేసిక్‌పై L డ్రైవర్స్, కువైట్, ఖతార్, ఒమన్, దుబాయ్‌కు లేబర్, ANM నర్స్ కావలెను. పాస్‌పోర్ట్ తప్పని సరి. LIC: B-0473/MUM/Part/1000+/5/8502/2009 ✆ : 94945 60315 [R-96]

■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి M/F ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 12000-35000/- ఫ్రీ రూమ్ + భోజనం. Hyd. ఫోన్ : 79953 74999. [HA-395]

■ హైదరాబాద్‌లో పనిచేయుటకు Transport In-charge, Transport Supervisor కావలెను. వివరాలకు ఫోన్ నెం: 9490620156 [HA-3610]

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ:18K. హైదరాబాద్ Ph: 9640258899, విజయవాడ Ph: 9640648899 [H-189305]

■ Wanted Marketing Vice Principals, Class Incharges, Qualification: Any Degree, Salary: 12000/- to 20000/- Experienced Persons Preferrable, Age: 25 to 45. Job Location: Rajahmundry. Master Minds College. Contact: 92487 33370 [G-4457]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పథకాల సమాచారం సమగ్రంగా ఉండాలి

- ఎంపీటీసీ సభ్యుల డిమాండ్
- వలంటీర్లను అవమానించిన పవన్ కల్యాణ్‌పై చర్యకు తీర్మానం

సామర్లకోట: ప్రభుత్వ పథకాల సమాచారం లబ్ధిదారులకు అందే విధంగా చూడాలని ఎంపీటీసీ సభ్యులు డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు అధ్యక్షతన మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం జరిగింది. విద్యుత్ కనెక్షన్‌కు దస్తావేజులు ఉండగా ఎన్ఓసీ ఉండాలనే నిబంధన సరికాదని ట్రాన్స్‌కో ఏఈ కృష్ణకు ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు హితవు పలికారు. మాధవపట్నం శ్మశాన వాటికకు విద్యుత్ సరఫరా పనులు వేగంగా పూర్తి చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ మేడిశెట్టి వీరభద్రం సూచించారు. పీబీదేవం ఎంపీటీసీ మలకల సూరిబాబు మాట్లాడుతూ పశుసంవర్థక శాఖ ద్వారా గేదెలను కొనుగోలు చేసుకునే అవకాశం స్థానికంగా ఉందని లబ్ధిదారులకు ఎందుకు తెలియజేయలేదని ప్రశ్నించారు. హర్యానా గేదెలైతే ఉచితంగా ఇచ్చినా తీసుకునే ప్రశ్నే లేదన్నారు. మండల పరిషత్తు వైస్ చైర్మన్ పేర్నిడి వెంకట్రాయుడు గట్లు ఆక్రమణకు గురి అవుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల నుంచి అందుతున్న పథకాల వివరాలను తెలియజేశారు.



పవన్ కల్యాణ్‌పై చర్యకు తీర్మానం ప్రవేశపెడుతున్న ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు

పవన్ వ్యాఖ్యలను ఖండిస్తూ తీర్మానం...

వలంటీర్లపై జనసేన అధినేత పవన్‌కల్యాణ్ చేస్తున్న వ్యాఖ్యను ఖండిస్తూ ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ మేరకు ఎంపీపీ తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ డి శ్రీలలిత, పరిపాలనాధికారి వి.సాయిబాబు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

ఆర్డీఓ జేఎస్ రామారావు

పెద్దాపురం: ఎస్సీ, ఎస్టీల సమస్యలపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని ఆర్డీఓ జె.సీతారామారావు అన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయ స్పందన హాలులో శుక్రవారం డివిజన్ స్థాయి ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సమావేశం ట్రైనీ కలెక్టర్ ప్రఖర్ జైన్, డీఎస్పీ లతాకుమారితో కలసి నిర్వహించారు. డివిజన్ పరిధిలో ఎఫ్ఐఆర్ స్థితిలో 120, చార్జ్‌షీట్ స్థితిలో 66, పోస్టుమార్టమ్ స్థితిలో రెండు కేసులు ఉన్నాయని, వాటికి రూ.1.47 కోట్లు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా మంజూరు చేసిందన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల పరిష్కారంలో మరింత చొరవ చూపాలని అధికారులకు సూచించారు. డీఎస్పీ లతాకుమారి మాట్లాడుతూ ఎఫ్ఐఆర్ నమోదు నుంచి బాధితులకు న్యాయం జరిగే వరకు సిబ్బందిదే బాధ్యతన్నారు. తహసీల్దార్ జితేంద్ర, ఎంపీడీఓ అశోక్‌కుమార్, డివిజన్‌లోని నాలుగు నియోజకవర్గాల నుంచి ఎన్నికైన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ జిల్లా కమిటీ మోకా పవన్‌కుమార్, దోకుబుర్ర భద్రం, త్రినాథ్‌దేవ్, పిల్లి జ్యోతి, డివిజన్ కమిటీ సభ్యులు అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ సీతారామారావు

విద్యార్థులకు స్టీల్ గ్లాసుల పంపిణీ

కొత్తపల్లి: కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు చదువులో రాణించాలనే లక్ష్యంతో సీఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో విద్యా విప్లవానికి శ్రీకారం చుట్టారని అమరవిల్లి సర్పంచ్ పులి జయబాబు అన్నారు. మండలంలోని అమరవల్లి ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం విద్యాకానుక కిట్లు, స్టీల్ గ్లాసులు పంపిణీ చేశారు. జగనన్న అమ్మఒడి, జగనన్న వసతిదీవెన, విద్యాదీవెన వంటి పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



అమరవల్లిలో విద్యార్థులకు స్టీల్ గ్లాసులు పంపిణీ చేసిన నాయకులు

హోటల్‌పై విజిలెన్స్ దాడి

- ఏడు గృహావసర సిలిండర్ల స్వాధీనం
- యజమానిపై 6ఏ కేసు నమోదు


సిలిండర్లు స్వాధీనం చేసుకున్న విజిలెన్స్ అధికారులు

పెద్దాపురం: పట్టణంలో పలు హోటల్లో విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ అధికారులు శుక్రవారం దాడులు చేశారు. ఇన్‌చార్జి విజిలెన్స్ అండ్ మోనటరింగ్ అధికారి కుమార్ ఆధ్వర్యంలో స్థానిక కబడివీధిలోని వినాయక హోటల్‌లో తనిఖీ చేసి ఏడు గృహావసరాల సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. హోటల్ యజయాని మణిరంత్‌పై 6ఏ కేసు నమోదు చేశారు. ఆయన వెంట ఇన్‌స్పెక్టర్ సత్యకిశోర్, ఎంఎస్‌ఓ విజయకుమారి, వ్యవసాయ అధికారి భార్గవ మహేష్, హెచ్‌సీ జీవానందం, కానిస్టేబుల్ ఈశ్వర్, సిబ్బంది ఉన్నారు.

నేరాల అదుపునకు ప్రత్యేక నిఘా

- ముఖ్య కూడళ్లలో సీసీ కెమెరాలు
- గంజాయి అక్రమ రవాణాపై నిశితంగా దృష్టిపెట్టాలి
- వాహనాల చోరీని నియంత్రించాలి
- జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్


సామర్లకోట రైల్వే స్టేషన్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్

సామర్లకోట: జిల్లాలో నేరాల అదుపునకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్టు ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీసు స్టేషన్‌ను ఆయన పరిశీలించారు. పట్టణ పరిధిలో నేరాలు జరిగే అవకాశాలు ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణ, గాంధీచౌక్, స్టేషన్ సెంటర్, రైల్వే స్టేషన్లను ఆయన పరిశీలించారు. పాత పోలీసు స్టేషన్ స్థలాన్ని పరిశీలించి దాని రక్షణకు అవసర మైన చర్యలు తీసుకోవాలని సీఐ కె.దుర్గాప్రసాద్‌కు సూచించారు. సామర్లకోట పోలీసు స్టేషన్‌కు వచ్చిన ఎస్పీకి డీఎస్పీ లతాకుమారి స్వాగతం పలికారు. ఇటీవల కాలంలో 14 నుంచి 18 ఏళ్ల మధ్య యువకులు మోటారు సైకిళ్లు దొంగిలిస్తూ తక్కువ ధరలకు విక్రయిస్తున్నారని, ఇటువంటి ఘటనలపై ప్రజలు తగిన సమాచారం ఇవ్వాలన్నారు. ఇంద్రపాలెం, తిమ్మాపురం పోలీసుస్టేషన్లకు సంబంధించి 8 గ్రామాలను సామర్లకోట పోలీసుస్టేషన్‌లో విలీనం చేసిన సందర్భంగా 12 మంది సిబ్బందిని అదనంగా నియమించినట్టు తెలిపారు. అయితే సామర్లకోట రూరల్ పోలీసుస్టేషన్ ప్రతిపాదన ఏదీ లేదని తేల్చి చెప్పారు. గంజాయి రవాణా రాష్ట్రం మీదుగా ఒడిశాకు జరుగుతోందన్న సమాచారం మేరకు ప్రత్యేక నిఘా పెట్టినట్టు తెలిపారు. అల్లూరిసీతారామరాజు జిల్లాలో గంజాయి సాగు పూర్తి తగ్గిపోయిందన్నారు. గంజాయి రవాణా కేసులల్లో కేజీ నుంచి 10 కేజీల లోపు మాత్రమే దొరుకుతున్నాయని, భారీ ఎత్తున రవాణాలను నివారించామని చెప్పారు. స్థానికుల సూచనల మేరకు పట్టణ పరిధిలో వన్‌వే అమలు జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ మేరకు స్థానిక సిబ్బందితో చర్చించామన్నారు. నైట్ పెట్రోలింగ్ జరిగేలా ప్రత్యేక వాహనం ఏర్పాటు చేస్తామని, స్థానిక పోలీసుస్టేషన్‌లో నిరూపయోగంగా ఉన్న రిసెప్షన్ సెంటర్ భవనాన్ని, పోలీసు స్టేషన్‌లో ఉన్న వాహనాలను ఆయన పరిశీలించి పలు సూచనలిచ్చారు. ఎస్సైలు గోపాలకృష్ణ, టి.సునీత, అడపా గరగారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానవహక్కుల సంఘ నాయకులు దొంగతనాలు, వన్‌వే అమలు చే యాలని వినతి పత్రం అందజేశారు.

ట్రిపుల్ ఐటీకి విద్యార్థుల ఎంపిక


యు.జాహ్నవి | సన్నిబోయిన అర్చన | పరిమి విజయ్‌కిరణ్ | ప్రభాస్

సామర్లకోట: మండల పరిధిలో మరో ముగ్గురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్టు ఎంఈఓ వై శివరామకృష్ణయ్య శుక్రవారం విలేకర్లకు తెలిపారు. ఉండూరు జెడ్పీ హైస్కూల్‌కు చెందిన యు.జాహ్నవి, నవర జెడ్పీ హైస్కూల్‌కు చెందిన సన్నిబోయిన అర్చన, జి.మేడపాడు జెడ్పీ హైస్కూల్‌కు చెందిన పరిమి విజయ్‌కిరణ్‌లకు నూజివీడ్ ట్రిబుల్ ఐటీలో సీట్లు వచ్చాయని తెలిపారు.

ట్రిపుల్ ఐటీకి విద్యార్థి ఎంపిక

కొత్తపల్లి: మండలంలోని యండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన స్వామిరెడ్డి సత్యశ్రీ శివగంగా ప్రభాస్ ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్టు శుక్రవారం ఎంఈఓ వేణుగోపాల్ తెలిపారు. పదో తరగతి పరీక్షల్లో 582 మార్కులతో ఉత్తమ పతిభ కనబరిచిన ప్రభాస్ ట్రిపుల్ ఐటీలో సీటు సాధించాడన్నారు. ఎంపికైన విద్యార్థిని ఎంఈఓ, ఉపాధ్యా యులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

లక్ష్య సాధనకు కృషి చేయాలి


కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఐ దుర్గాప్రసాద్

సామర్లకోట: స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్‌లో ప్రాజెక్టు చేతన, స్పందన ఈద ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ×కేరీర్ డే≈ నిర్వహించారు. శుక్రవారం హైస్కూల్ హెచ్‌ఎం తోటకూర సాయి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీఐ కె.దుర్గా ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని వాటి సాధనకు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్ల వద్ద శుభ్రం చేయండి

పెద్దాపురం: స్థానిక వాలుతిమ్మాపురం రోడ్డులోని టిడ్కో ఇళ్ల వద్ద ఉన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఎం పట్టణ కమిటీ శుక్రవారం మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్రకు వినతి పత్రం అందజేసింది. సీపీఎం నాయకులు నీలపాల సూరిబాబు, సిరిపురపు శ్రీనివాస్, డి.క్రాంతికుమార్ తదితరులు వినతి పత్రం అందజేసిన వారిలో పాల్గొన్నారు.

ఆటోను ఢీకొన్న స్కూల్ బస్సు

సామర్లకోట: మండల పరిధిలోని పనసపాడు గ్రామంలోని శ్మశ్మాన వాటిక సమీపంలో శుక్రవారం సాయంత్రం ఆటోను కాకినాడ మోహన్ స్కూల్ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో నుజ్జయ్యింది. ఆటో డ్రైవర్ తీవ్రం గా గాయపడ్డాడు. స్థానికులు అతనిని కాకినాడ గోడారి గుంటలోని ప్రైవేటు ఆస్పత్రికి చికిత్స నిమితం తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జరిమానా

సామర్లకోట: డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి శుక్రవారం కోర్టు జరిమానా విధించింది. సీఐ కె.దుర్గాప్రసాద్ కథనం ప్రకారం గురువారం రాత్రి మద్యం తాగి వాహనాలు నడిపిన గండేపల్లి మండలం ఎర్రంపాలెం గ్రామానికి చెందిన రేగుళ్ల దొరబాబు, సామర్లకోటకు చెందిన సకురి శ్యామ్‌లను అరెస్టు చేసి కాకినాడ కోర్టు న్యాయమూర్తి ముందు హాజరుపరచగా ఒకొక్కరికీ రూ.10వేలు చొప్పున జరిమానా విధించినట్లు దుర్గాప్రసాద్ తెలిపారు.

జయహో చంద్రయాన్

ప్రత్తిపాడు రూరల్: ఇస్రో చేస్తున్న చంద్రయాన్–3 ప్రయోగం విజయవంతం కావాలని కోరుతూ మండలంలోని ధర్మవరంలో శ్రీప్రతిభ విద్యాలయ విద్యార్థులు శుక్రవారం ప్రదర్శన చేపట్టారు. విద్యా సంస్థ అధినేత డి.శేషారావు చంద్రయాన్–3 విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తూ జయహో భారత్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం డి.సత్యనారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి.నాగేశ్వరరావు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.